సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం

- అందరి దృష్టి పార్లమెంట్ ఎన్నికలపైనే
- ఇప్పట్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు లేనట్టే..!
- ఫిబ్రవరిలో రానున్న ప్రత్యేకాధికారుల పాలన
- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మరోసారి ఓటరు జాబితాకు సవరణలు
- 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారికి ఓటరుగా నమోదుకు అవకాశం
- దరఖాస్తులు స్వీకరిస్తున్న బూత్ లెవల్ అధికారులు
- ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదల
- ఎంపీ ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్లతో ఈసీ వీడియో కాన్ఫరెన్స్

ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇటీవల సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్‌లో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. త్వరలోనే మిగతా నియోజకవర్గాల సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ సైతం పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. ఫిబ్రవరిలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉండడంతో సార్వత్రిక ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి.

సిద్దిపేట, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఇటీవల రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ముగిసి నూతన ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇక స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలు నూతన సంవత్సరంలో జరిగే అవకాశాలు ఉన్నాయి. ముందుగా స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తాయని అన్ని పార్టీల వారు, ఆశావహులు భావించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు ఇప్పట్లో జరిగే ఛాన్స్ లేదని పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొత్త ప్రభుత్వం ఇటీవలే ఏర్పడినందున ఇప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే అవకాశం లేదని చెప్పవచ్చు. జనవరి నెలతో ముగియనున్న సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యేకాధికారుల పాలన రానున్నట్టు సమాచారం. ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారుల పాలన గ్రామాల్లో కొనసాగనున్నది. ఇక అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టిపెట్టాయి. కొత్త సంవత్సరంలో ఫిబ్రవరిలో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగానే ఓటరు జాబితాలో సవరణలు, నూతన ఓటరు నమోదు తదితర ప్రక్రియను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాల అధికార యంత్రంగాలు చేపడుతున్నాయి. జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయడానికి విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ స్థాయిలోని బూత్‌లెవల్ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వీటితో పాటు ఓటరు జాబితాలో పేరు తప్పుల సవరణతో పాటు ఇతర ప్రాంతాలకు మార్పు చేసుకునే అవకాశం కల్పించడంతో సంబంధిత ఫారాలను నింపి అధికారులకు అందిస్తున్నారు. ఆన్‌లైన్‌లో సైతం దరఖాస్తు చేసుకునే అవకాశం సైతం ఎన్నికల కమిషన్ కల్పించింది. ముఖ్యంగా ఫిబ్రవరి రెండో వారంలో తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టిసారించి కార్యాచరణను సిద్ధం చేస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ఉంటాయి. వీటితో పాటు సిద్దిపేట జిల్లా పరిధిలో కరీంనగర్, భువనగిరి పార్లమెంట్ స్థానాలు విస్తరించి ఉన్నాయి. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇటీవల దుబ్బాక ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఇటీవల ఎంపీ పదవికి రాజీనామా చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు సమాయత్తం అవుతున్నాయి. మాజీ మంత్రి